https://vijayamdaily.com

# విజయం

పేజీలు : 08

- అక్షర సమరానికి నాంది..

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

ఆదివారం / ఫిబ్రవరి 19 / 2023

https://vijayamdaily.com







# శంభో..శివ శంభో.. శివశివ శంభో..

హరహరమహాదేవ శంభో శంకర.. శంభో..శివశంభో..శివశివశంభో.. అంటూ శివనామస్మరన మారుమోగింది.. ఓం నమ:శివాయ.. అంటూ భక్తులు నామస్మరణ చేశారు. దేవాయలన్నిభక్తజనంతో నిండిపోయాయి.. భక్తులు శివపార్వతుల దర్శనం కోసం పోట్టెత్తారు. దీంతో శివరాత్రి పర్వదినం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శివరాత్రి శోభ కనిపించింది. ముఖ్యంగా ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వరాలయం, కూసుమంచి శ్రీగణపేశ్వరాలయం, ఖమ్మం నగరంలోని శివక్షేత్రాలకు భక్తులు పోటేత్తారని చెప్పాలి. తీర్థాల జాతరకు సుమారు 5లక్షల మంది భక్తులు, కూసుమంచి శివాలయానికి లక్షకు పైగా భక్తులు తరలివచ్చినట్లుగా దేవదాయశాఖాధికారులు చెబుతున్నారు. ఈ శివక్షేత్రాలను ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు.

- పోటేత్తిన భక్తజనం
- శివపార్వతులను దర్శించుకున్న లక్షలాధి మంది భక్తులు
- తీర్థాల జాతరకు భారీగా వచ్చిన జనం
- కూసుమంచి శివాలయంకు లక్షకు పైగా తరలివచ్చిన భక్తులు
- శివపార్వతులను దర్శించుకున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు

2లో...

## నేటి నుంచి ఎంపీ నామ పర్యటన

ఖమ్మం (ప్రతినిధి-విజయం న్యూస్)



బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈ నెల 19, 20 తేదీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారని ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. 19వ తేదీ ఆదివారం ఉదయం సత్తుపల్లి శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య తో కలిసి కల్లూరు మండలం లో కల్లూరు, కప్పలబంధం, చంద్రుపట్ల గ్రామాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు అలానే మధ్యాహ్నం కొత్తగూడెం, జూలూరుపాడు మండలాల్లో పర్యటించి స్థానికంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 20వ తేదీన మధిర మండలంలోని పలు గ్రామాల్లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి ఎంపీ నామ పర్యటిస్తారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ ఆఫీస్ కోరింది.

## శివక్షేత్రాల్లో పూజలు చేసిన

# భట్టి దంపతులు

### ఘనంగా స్వాగతం పలికిన అర్చకులు, దేవదాయశాఖాధికారులు

(మధిర/ఖమ్మం-విజయం న్యూస్)

శివరాత్రి పర్వదినం సందర్భంగా మధిర నియోజకవర్గంలోని ఆయా శివక్షేత్రాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మధిరలోని స్నానాలు లక్ష్మి పురం గ్రామం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి జాతర లో సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు వైరా నియోజకవర్గ ఇన్చార్జి మాలోత్ రాందాస్ నాయక్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,దొడ్డ పుల్లయ్య,యడ్లపల్లి వీరయ్య చౌదరి, స్నానాల లక్ష్మి పురం గ్రామ సర్పంచ్ అమ్మిక రామారావు, ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ, చిట్టోజి వెంకట చారి, నూతి వెంకటేశ్వరరావు,సంగేపు కృష్ణ,తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.



2లో..

# శంభో..శివశంభో..శివశివశంభో...



(కూసుమంచి,ఖమ్మం రూరల్,
ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. హరహరమహాదేవశంభో..శివశంభో అంటూ ఓం నమ:శివాయ అంటూ భక్తులు నామస్మరణ చేశారు. శివపార్వతుల కల్యాణ గడియ అయిన శివరాత్రి రోజు యావత్తు శివభక్తులకు ఇష్టమైన రోజు. ఈ రోజున భక్తులు శివనామస్మరణలో భక్తిభావంలో మునిగిపోతారు. అలాంటిదే జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆయా శివక్షేత్రాలన్ని భక్తజనంతో నిండిపోయాయి. ఉమ్మడి జిల్లా మొత్తం శివరాత్రి శోభను సంతరించుకుంది. భక్తులు తెల్లవారుజాము నుంచే శివపార్వతుల దర్శనంకు ఎగబడ్డారు. ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకాలు చేశారు. చల్లంగా చూడాలని వేడుకున్నారు. శివక్షేత్రాలను మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, రాములు నాయక్, ఉపేందర్ రెడ్డి, హరిప్రియనాయక్, సండ్ర వెంకటవీరయ్య, పొదెం వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, జడ్పీచైర్మన్ లు లింగాల కమల్ రాజు, కోరం కనకయ్య, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దంపతులు ప్రత్యేకంగా పూజలు చేశారు.

### తీర్థాలలో పోటేత్తిన భక్తజనం

ఖమ్మం జిల్లాలోనే అత్యంత వైభవంగా శివరాత్రి వేడుకలు



జరిగే ఏకైక జాతర తీర్థాల జాతర. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో మూడు నదుల కలియక సంగమ ప్రాంతమే కూడలీగా నామకరణం ఉంది. ఈ కూడలి జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకుంటారు. ప్రతి ఏఢాదిలాగే ఈ ఏఢాది కూడా లక్షలాధి మంది భక్తులు తీర్థాల జాతరకు పోట్టెత్తారు. శ్రీసంగమేశ్వరస్వామి దేవాలయంలో తెల్లవారుజామున 1గంట నుంచే అభిషేక, పూజా కార్యక్రమాలు, దర్శన కార్యక్రమాలు ప్రారంభమైయ్యాయి. మొదటిగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి-విజయలక్ష్మి దంపతులు ప్రత్యేకంగా రౌద్రాభిషేకం చేసి, పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం లక్షలాధి మంది భక్తులు సంగమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. భక్తజనం రాకతో కూడలి రోడ్డు రద్దీగా మారింది. ఉదయం నుంచే భారీగా జనం తరలిరావడంతో రహదరులన్ని నిండిపోయి ట్రాఫిక్ జామ్ అయిన పరిస్థితి నేలకొంది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. పోలీస్ బందోబస్తుతో ట్రాఫిక్ సమస్యను కొంత మేరకు తీర్చగలిగారు. ఇక తీర్థాల జాతరకు వచ్చిన భక్తజనం మున్నేరులో స్నానాలు అచరించారు. అనంతరం వారి పిండప్రాదన కార్యక్రమాలను పూర్తి చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మున్నేరులో కొంతమేరకు నీరు నిల్వ ఉండటం. భక్తులు పేద్ద సంఖ్యలో తరలిరావడంతో స్నానాలకు కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇక ఎండలు మండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సంగమేశ్వరస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డితో పాటు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, కలెక్టర్ వి.పి.గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అదనపు కలెక్టర్ మదుసూదన్ ప్రత్యేకంగా పూజలు చేశారు.

### కూసుమంచి శివాలయంకు భారీగా భక్తజనం

కాకతీయుల కళాదర్పణం, 11వశతాబ్దం నాటి పురాతనదేవాలయం శ్రీ గణపేశ్వరాలయం శివరాత్రి శోభను సంతరించుకుంది. ఖమ్మం జిల్లాతో పాటు సూర్యపేట, మహబూబాబాద్ జిల్లా నుంచి అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామున 1గంట నుంచి ప్రత్యేక అభిషేకాలను అర్చకులు శేషగిరిశర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వేలాధి మంది భక్తులు శివపార్వతులను దర్శించుకున్నారు. ఆసీయాలోనే అతిపెద్ద శివలింగమైన కూసుమంచి శివాలయంను భక్తులు దర్శించుకునేందుకు పోటీ పడ్డారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పాలక సభ్యులు, దేవదాయశాఖాధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు భారీ ఏర్పాట్లు చేశారు. అధికారులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కూసుమంచి సీఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించి ట్రాఫిక్ సమస్యలేకుండా చర్యలు తీసుకున్నారు. కూసుమంచి శివాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నేత రాయల నాగేశ్వరరావు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## శివక్షేత్రాల్లో పూజలు చేసిన భట్టి దంపతులు



### శ్రీభ్రమాంభికారామలింగేశ్వరస్వామి దేవాలయం

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు - నందిని దంపతులు చింతకాని మండలం నేరడ గ్రామంలో గల శ్రీ భ్రమాంబికా రామలింగేశ్వర స్వామి వారికి పూజలు చేశారు, ముందుగా వారి దంపతులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు, వేదపండితులు వారికి ఈ సందర్భంగా దీవెనలు అందించారు.

### మృత్యుంజయ స్వామికి భట్టి దంపతుల ప్రత్యేక పూజలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మధిరలోని మహిమాన్విత శ్రీ మృత్యుంజయ స్వామి వారి ఆలయంలో శనివారం సీఎల్పీ నేత భట్టి విక్రమార్క-నందని దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, ఈవో జగన్మోహన్ రావు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం భట్టి విక్రమార్క దంపతులకు అర్చకులు ఆశీర్వచనాలు అందించగా ఆలయ చైర్మన్, ఈవో, కమిటీ సభ్యులతో కలిసి దుషాలువాతో సన్మానించారు.

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణం

### శివక్షేత్రాల్లో ఘనంగా కల్యాణ మహోత్సవం కనులారా తిలకించిన భక్తులు

(కూసుమంచి, ఖమ్మం రూరల్-విజయం న్యూస్)



శివరాత్రి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లాలోని ఆయా శివాలయాల్లో శివపార్వతుల కళ్యాణమహోత్సవం శనివారం రాత్రి అంగరంగా వైభవోపేతంగా జరిగింది. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో సంగమేశ్వరుడు, కూసుమంచి మండలంలోని గణపేశ్వరుడు, నిలాద్రిలో నీలాద్రీశ్వరుడు అనేక ప్రాంతాల్లో ఉన్న శివపార్వతుల కల్యాణం ఘనంగా జరిపించారు.



శివపార్వతుల కళ్యాణం తిలకించేందుకు వేలాదిమంది భక్తులు కల్యాణవేదికకు తరలివచ్చారు. పదుల సంఖ్యలో దంపతులు పీఠలపై కుర్చుని శివపార్వతుల కల్యాణంను జరిపించారు. రాత్రి పదిగంటలకు సుముహూర్తంన స్వామివారి కల్యాణంను ఘనంగా జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. అంతకుముందు కల్యాణ వేదిక వద్ద చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## కూసుమంచి శివాలయంకు పోటేత్తిన భక్తజనం

(కూసుమంచి-విజయం న్యూస్)

కాకతీయుల కళాదర్పణం, 11వశతాబ్దం నాటి పురాతనదేవాలయం శ్రీ గణపేశ్వరాలయం శివరాత్రి శోభను సంతరించుకుంది. శివాలయంకు భక్తజనం పోటేత్తారు. ఎప్పుడు రానంతగా భారీగా భక్తులు తరలిరావడంతో కూసుమంచి శివాలయం భక్తులతో కిటకిటలాడింది.



ఖమ్మం జిల్లాతో పాటు సూర్యపేట, మహబూబాబాద్ జిల్లా నుంచి అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున్న భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజామున 1గంట నుంచి ప్రత్యేక అభిషేకాలను అర్చకులు శేషగిరిశర్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వేలాధి మంది భక్తులు శివపార్వతులను దర్శించుకున్నారు.ఆసీయాలోనే అతిపెద్ద శివలింగమైన కూసుమంచి శివాలయంను భక్తులు దర్శించుకునేందుకు పోటీ పడ్డారు. భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా పాలక సభ్యులు, దేవదాయశాఖాధికారులు, సర్పంచ్, ఎంపీటీసీలు భారీ ఏర్పాట్లు చేశారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

## 26న ఖమ్మంలో జరిగే మహాసభను జయప్రదం చేయాలి

### గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి అనంతారపు వెంకటాచారి

**కారేపల్లి ఫిబ్రవరి18(విజయం న్యూస్):**

గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తింపునిచ్చి ఆదుకోవాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరపు వెంకటాచారి కోరారు. శనివారం మండల కేంద్రమైన కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారామెడికల్ బోర్డు ద్వారా 429 జీవోను విడుదల చేసి కొంతమందికి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి మరి కొంతమందికి కొద్ది రోజులపాటు శిక్షణ నడిపించి బడ్జెట్ విడుదల చేయకపోవడంతో ఆగిపోయింది. కాగా అప్పటినుండి గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి గుర్తింపునివ్వటంలో ప్రభుత్వాలు సారం చేస్తూ



వచ్చాయన్నారు. 2014 ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ తన మేనిఫెస్టోలో గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారని దానిని నీటి వరకు అమలు చేయకపోవడంబాధాకరమన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని గ్రామీణ వైద్యులకు పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

ఈనెల 26న ఖమ్మం బైపాస్ రోడ్ లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం 22వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు విశిష్ట అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తోపాటు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, తెలంగాణ అనుభవవైద్యుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాలతి తదితరులు హాజరవుతున్నారనిపేర్కొన్నారు. ఈ మహాసభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గ్రామీణ వైద్యులు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సూచించారు.

# ముక్కంటి సేవలో ఎమ్మెల్యే రాములు నాయక్

## శివ నామస్మరణతో మార్మోగిన కోటిలింగాల



**కారేపల్లి ఫిబ్రవరి18 (విజయం న్యూస్):**

మహాశివరాత్రి పురస్కరించుకుని దేవాలయాల్లో శివనామస్మరణాలతో మార్మోగాయి. సందర్భంగా శనివారం గేట్ కారేపల్లిలోని శ్రీఉమా సమేత రామలింగేశ్వర దేవాలయం, పొలంపల్లి పంచాయితీ కోటిలింగాలలో స్వయంభుగా వెలసిన శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయలలో ప్రత్యేక పూజలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్. ఎమ్మెల్యేను దేవస్థాన అర్చకులు, దేవాలయ కమిటీ వారు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. సందర్శకుల తాకిడితో ఆలయాలు కిటకిటలాడాయి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ఉదయం నుంచే పూజలు చేశారు. కోటిలింగాల దేవాలయ ప్రాంగణమంతా శివ నామస్మరణతో మార్మోగింది. ఇసుకేసిన రాలనంత జనంతో దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ అ మహా శివుని ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, వైరా నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, వారు అష్టైశ్వర్యాలతో భోగభాగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. దేవదాయ శాఖ సహకారంతో ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని అన్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ప్రతి ఒక్క భారతీయుడికి అందాలంటే భారతీయ రాష్ట్ర సమితితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్ ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మండల నాయకులు ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, తోటకూరి రాంబాబు, అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, ముత్యాల వెంకటప్పరావు, సర్పంచ్ లు భూక్య కల్పన, బానోత్ కుమార్, గుగులోత్ సక్కు, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, డేగల ఉపేందర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, మండల మైనారిటీ నాయకులు షేక్ గౌస్ పాషా, షేక్ షఫీ, నాయకులు బాణోత్ వీరన్న(చక్రం), జర్పుల ధోని, జాల సాంబ, కార్యాలయం ఇంచార్జ్ తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏన్కూర్‌లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## – కేసుపల్లిలో వైభవంగా బ్రహ్మంగారి కళ్యాణం

**ఏన్కూరు, ఫిబ్రవరి 18 (విజయం న్యూస్)**



మండల వ్యాప్తంగా శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గార్ల ఒడ్డు, నాచారం, ఏన్కూరు, టిఎల్ పేట, హిమం నగర్, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో నీ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఏన్కూరు, బి.ఆర్ పురం గ్రామాల్లోని శివా లయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, కళ్యాణ కార్య క్రమాలు జరిగాయి. మండల పరిధిలోని కేసు పల్లి బ్రహ్మంగారి దేవాలయంలో వైభవ ంగా బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవాన్ని మంగళ వాయిద్యాలు, వేద పండితుల మం త్రోచరణాల మధ్య వైభవంగా జరిగింది. ప్రతి ఏటా శివరాత్రి రోజున ఇక్కడ బ్రహ్మం గారి కళ్యాణం జరపటం ఆనవాయితీగా వస్తున్నది. సాయంత్రం గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాయల

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయం న్యూస్)**

నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామంలోని శ్రీ వైద్యనాథస్వామి వారి దేవస్థానంలో మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారిని టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నేలకొండపల్లి భక్త రామదాసు యూత్ అధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన పులిహోర, మంచి నీరు పంపిణీ చేశారు. నేలకొండపల్లి వాసవి క్లబ్ వారి అధ్వర్యంలో భక్తులకు పులిహోర పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. నేలకొండపల్లి మండలం రియల్ ఎస్టేట్ వ్యాపారుస్థులు భక్తులకు పులిహోర మంచి నీరు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.. భక్త రామదాసు సర్వీస్ సోసైటీ అధ్వర్యంలో భక్తులకు మంచినీరు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయం నందు మజ్జిగ పంపిణీ...

**మణుగూరు ఫిబ్రవరి 18 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని శివలింగాపురం నందుగల శ్రీ నీలకంటేశ్వర స్వామి ఆలయమునందు మహాశివరాత్రి పురస్కరించుకొని మణుగూరు వాసవి క్లబ్ మరియు వాసవి వనిత వైభవం క్లబ్ వారు సంయుక్త ఆధ్వర్యంలో కాకతీయుల నాటి పురాతన దేవాలయం శ్రీ నీలకంటేశ్వర ఆలయమునందు 300 లీటర్ల పెరుగుతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం మరియు ప్రసాద వితరణ నిర్వహించబడినది . ఈ కార్యక్రమాన్ని వి 106 ఏ గవర్నర్ కేసిజి ఎఫ్ క్రౌన్ స్టార్ దోసపాటి వెంకటేశ్వర రావు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రీజన్ వన్ చైర్ పర్సన్ చిత్త లూరు రమేష్ బాబు ,జోన్ చైర్ పర్సన్ దింటకుర్తి బ్రహ్మయ్య ,కే సి ఎఫ్ ఇంచార్జ్ బండారు నరసింహారావు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిట్టూరి శేషు కుమార్ ,వాసవి వనిత వైభవం క్లబ్ ప్రెసిడెంట్ చిట్టూరి నాగరత్నమని ,రీజన్ సెక్రెటరీ చిత్తలూరి ఉమా, శ్రీరామ్ స్వర్ణ, బండారు మానస, దోసపాటి స్వర్ణ, గొల్లపూడి ధనలక్ష్మి, కన్నా స్వప్న, స్వరాజ్యం, కన్నా రాకేష్, కేశ ప్రసాద్, కొనిజర్ల కృష్ణమూర్తి, గొల్లపూడి బ్రహ్మాజీ, సంక రాధా శ్యామ్ గుప్తా పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేల అసమర్థత.. ఆదివాసీల అవస్థ

**నూగురు వెంకటాపురం/ఫిబ్రవరి 18(విజయం న్యూస్)**

ప్రభుత్వాన్ని ప్రశ్నించలేని గిరిజన ఎమ్మెల్యేల అసమర్ధత కారణంగానే గిరిజనులు అవస్థలు ఎదుర్కొంటున్నారని ఆదివాసి సీనియర్ నాయకుడు పూనెం సాయి ధ్వజమెత్తారు. రహదారులు భవనాలు అతిథి గృహంలో ఆదివాసీ యువత సమావేశం మడకం రవి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సాయి దొర పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంతో ఆదివాసి తెగకు అత్యధికంగా నష్టం వాటిల్లిందన్నారు. సుప్రీంకోర్టులో రద్దయిన జీవో నెంబర్ 3కు కావలసిన ఆధారాలను చూపించలేకపోవడం ఎమ్మెల్యేల అసమర్ధతే కారణం అన్నారు. గిరిజన సలహా మండలి కూడా విఫలం కావడం గిరిజనుల అభివృద్ధికి గొడ్డలి పెట్టు అన్నారు. ఇటువంటి అజ్ఞానం కలిగిన ఎమ్మెల్యేలతో ప్రయోజనం లేదంటూ వారిపై మండిపడ్డారు. ఏజెన్సీలో జీవో నెంబర్ 317 రాజ్యాంగ విరుద్ధమని ఆగ్రహం చెందారు. మైదాన ప్రాంతాల వారిని ఏజెన్సీకి బదిలీ చేయడంపై ఎమ్మెల్యేలు మౌనం వహించడం సరికాదన్నారు. ప్రభుత్వానికి గిరిజనుల ఆక్రందనలు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డ మాదిరి ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలుపే విధంగా తీర్మానం చేయడం ఏమిటన్నారు. ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్టుగా ఎమ్మెల్యేలు వ్యవహరిస్తే ఆదివాసి గ్రామాలలో వారి రాజకీయ భవిష్యత్తుకు గోరి కడతామని హెచ్చరించారు. పూనెం నరేష్ , పార్థు,యశ్వంత్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**అశ్వాపురం, ఫిబ్రవరి 18, (విజయం న్యూస్)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం అశ్వాపురం మండలంలో శివనామ స్మరణతో మార్మోగింది. మండలంలోని మల్లెలమడుగు, చింతిరి యాల శైవాలయలలో మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు శివాలయాలను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పండుగను పురస్కరించుకొని ప్రజలు ఉదయాన్నే నదీ స్నానానికి సమీపంలోని చింతిరియాల గోదావరి నదికి చేరుకొని, నది జలాలను తీసుకు వచ్చి శివునికి ప్రత్యేక పూజల్లో ఉపయోగించారు. శివరాత్రి మహోత్సవం పురస్కరించుకొని మండలంలోని అన్ని శైవాలయాలు శోభాయ సుందరంగా అలంకరించారు. మహా శివరాత్రి సందర్భంగా శివునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లింగోద్భవ సమయంలో ప్రత్యేక అభిషేకాలు, శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. మండలంలోని శివ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో భారీ ఎత్తున మహాశివరాత్రి పూజా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.



# తీర్థాల సంగమేశ్వరుడ్ని దర్శించుకున్న కలెక్టర్, సీపీ

**ఖమ్మం, ఫిబ్రవరి 18(విజయం న్యూస్):**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ లు కుటుంబ సమేతంగా ఖమ్మం రూరల్ మండలం తీర్థాల శ్రీసంగమేశ్వర ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసిద్ధి గాంచిన శ్రీ సంగమేశ్వర అలయన్ని ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా దర్శించుకుంటామని ఈ ఏడు కుడా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు.



# బిఆర్ఎస్ మండల ఎస్టి సెల్ అధ్యక్షుడి తొలగింపు

**- పార్టీ కార్యకలాపాలకు గైర్హాజరుపై అసంతృప్తి కారణం**

**- మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉమాశంకర్**

**కారేపల్లి, ఫిబ్రవరి18 (విజయం న్యూస్):**

కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడి బాధ్యతలు తొలగించినట్లు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమా శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఉమా శంకర్ మాట్లాడుతూ. ఎస్టీ సెల్ అధ్యక్షుడు పార్టీ కార్యక్రమాలకు సక్రమంగా రాకపోవడం తో పాటు వారికి ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయకపోవడంతో అతనికి అప్పగించిన మండల ఎస్టీ సెల్ బాధ్యతలను తొలగించినట్లు తెలియజేశారు. త్వరలోనే మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడిని ప్రకటిస్తామని అన్నారు.

# నేలకొండపల్లిలో భక్తులకు పులిహోర, మంచి నీరు పంపిణీ

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయం న్యూస్)**



పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం నేలకొండపల్లి గ్రామం శ్రీ వైద్యనాథ స్వామి వారి దేవస్థానం వద్ద మహా శివరాత్రి సందర్భంగా దేవాలయానికి విచ్చేయుచున్న భక్తులకు నేలకొండపల్లి భక్త రామదాసు యూత్ ఆధ్వర్యంలో పులిహోర మరియు మంచి నీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల అంజని,చావా ప్రశాంత్ కుమార్, సోమనబోయిన నవీన్, హరితేజ, అనంత ప్రసన్న, కైలాసపు గోపి, గొలుసు పవన్, ఎర్ర శివ, పగిడి కత్తుల సుదర్శన్ తాత అఖిల్, అనంత మనోజ్ ,దేశ బోయిన శ్రీధర్, కాసాని వెంకటేష్, తోట ధనుష్, గుండు మహేష్, భూక్య మనోజ్, వెంకట సాయి, సమ్మటి శివ, గణేష్, గ్రామ పెద్దలు దోసపాటి కల్పన, దోసపాటి శేఖర్, జెర్రిపోతుల సత్యనారాయణ, సోమనబోయిన వెంకన్న, గెల్లా జగన్మోహన్రావు, లక్కం ఏడుకొండలు, శీను, మంకెన వాసు బచ్చలకూరి నాగరాజు, భూక్య చిన్న నాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, చిట్టా సైదిరెడ్డి, చిలకల సీతారామమ్మ, వంగవీటి నాగేశ్వరరావు, జెర్రిపోతల మురళి, యడవల్లి నాగరాజు, అడిగాను నరేష్, యాతాకుల శ్రీనాథ్, యడవల్లి హుస్సేన్, తుమ్మ యశ్వంత్, అనంతు నాగేంద్ర బాబు, ఖమ్మం భరత్, కోప్పు సాయి, మోహన్ పాల్గొన్నారు.

# శివపార్వతులను దర్శించిన ఎమ్మెల్యే కందాళ



**- తీర్థాలలో అభిషేకం చేసిన కందాళ దంపతులు**

**- ఘనస్వాగతం పలికిన పూజారులు, పాలకసభ్యులు**

**- ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించిన ఎమ్మెల్యే**

**(కూసుమంచి, ఖమ్మంరూరల్-విజయంన్యూస్)**

మహాశివరాత్రి సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని పలు శివక్షేత్రాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి-విజయలక్ష్మి దంపతులు ప్రత్యేకంగా పూజలు చేశారు. కాకతీయుల కళాదర్పణమైన కూసుమంచి గణపేశ్వరాలయాన్ని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ప్రత్యేకంగా పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అర్చకులు, పాలక సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, దేవదాయశాఖాధికారులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. ద్వజస్థంభం వద్ద, శివలింగం గర్భగుడిలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం దేవాలయ చైర్మన్ కొక్కిరేణి సీతారాములు, దేవాలయ ఈవో శ్రీకాంత్, పాలక సభ్యులు ఘనంగా సన్మానించారు. జ్ఞాపికను అందించారు. అనంతరం భక్తుల కొరకు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన పులిహోర ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ దంపతులు ప్రారంభించారు. అలాగే శివరాత్రి పర్వదినం సందర్భంగా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామ పరిధిలోని శ్రీ బాల కోటేశ్వర స్వామి వారిని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సతీమణి విజయమ్మ దర్శించుకున్నారు.

## సంగమేశ్వరాలయంలో అభిషేకం చేసిన ఎమ్మెల్యే

ఖమ్మం జిల్లాలోనే అత్యంత వైభవంగా జరిగే శివరాత్రి ఉత్సవాలకు కేరాఫ్ అడ్రస్ తీర్థాల జాతర. ఆ జాతరలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దంపతులు హాజరైయ్యారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, విజయక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామున 1గంట సమయంలో ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక మొదటి అభిషేకాలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, దేవదాయశాఖాధికారులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందర్నిచల్లగా చూడాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. పాడిపంటలు పండి రైతులు, ప్రజలందరు సుభీక్షంగా సంతోషంగా ఉండేవిధంగా శివపార్వతులు ఆశీర్వదించాలని కోరుకున్నానని తెలిపారు.